# Community Outreach Programmes 2022-23

1. On January 1, 2023, Calendar Release event which was held at Malkapuram Public Library & Sri Sai Latha Public School in Kranthi Nagar.




2. On January 12, 2023, St. Ann's College celebrated National Youth Day on the eve Swami Vivekananda Jyanthi.



3. On January 25, 2023, EPS Bhagya Lakshmi and Anasuya Devi served as resource persons in an extension lecture on importance of voting organized by the Department of Politics and some of our NSS volunteers of this college participated at Dr. V. S. Krishna Government Degree College.



ఈనాడు
epaper.eenadu.net

# బ్రహ్మాస్త్రం... ఇక మా సొంతం..!

న్యూస్‌టుడే, గాజువాక, సింధియా

ప్రజాస్వామ్య పరిరక్షణకు బ్రహ్మాస్త్రంలా ఉపయోగపడే ఓటు హక్కు తమ చేతికి దక్కడంతో యువ ఓటర్లలో చైతన్యం ఉరకలెత్తుతోంది. ఈనెల1 నాటికి 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించడంతో గాజువాక, పశ్చిమ నియోజకవర్గంలో అర్హులైన వారికి ఓటరు జాబితాలో చోటు దక్కింది. భవిష్యత్తు ఎన్నికల్లో సుపరిపాలన, అభివృద్ధికే తమ మద్దతు ఉంటుందని యువగళం వినిపిస్తున్నారు.

● నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

● **ఇదో గొప్ప అవకాశం:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైంది. కొత్తగా ఓటరు జాబితాలో చోటు దక్కడం గొప్ప అవకాశంగా భావిస్తున్నాం. భవిష్యత్తులో మెరుగైన పాలన అందించే నాయకుడిని ఎంచుకునే వీలుకలిగింది. ఎన్నికల రోజు యువత నిర్లక్ష్యం చేసి హక్కు వినియోగించుకోకపోతే.. సమాజానికి ద్రోహం చేసినట్లే.

–తరుణ్, గోవింద్, పెదగంట్యాడ

● **మన చేతుల్లోనే భవిష్యత్తు..:** యువత చేతుల్లో దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. అర్హులైన వారు బాధ్యతగా దేశాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలి. ఇన్నాళ్లు ఎదురు చూసిన హక్కు దక్కడం ఎంతో ఆనందంగా ఉంది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఓటు సద్వినియోగం చేసుకుంటాం.

–కె.పుష్ప, హర్షవర్ధిని, గాజువాక

● **స్వేచ్ఛ ఉండాలి:** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు వీలుగా ఎన్నికల కమిషన్ స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించాలి. ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా వేసే ఓటుతో దేశాభివృద్ధి సాధ్యపడుతుంది. సరైన పాలకులను ఎన్నుకునే అవకాశం దక్కడం ఎంతో ఆనందంగా ఉంది. యువత ఓటు వినియోగంలో అశ్రద్ధ చూపకూడదు.

–కె.నమీనా, బీఏ విద్యార్థిని

| | 2019 నాటి సంఖ్య | | 2022 జనవరి నాటికి | | 2023 జనవరిలో | |
|---|---|---|---|---|---|---|
| మొత్తం ఓటర్లు | 309326 | 236310 | 312610 | 241133 | 310538 | 234917 |
| పురుషులు | 157542 | 121810 | 158888 | 124338 | 157055 | 120727 |
| మహిళలు | 151769 | 114492 | 153704 | 116782 | 153465 | 114177 |
| ఇతరులు | 15 | 08 | 18 | 13 | 18 | 13 |

సూచికలు (ఓటర్ల వివరాలు): ■ గాజువాక ■ విశాఖ పశ్చిమం

● **నిర్లక్ష్యం చేయకూడదు..:** ఓటు హక్కు చేతికి వచ్చిన ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలి. అప్పుడే సమాజం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. ఒక్కరోజులో మనం తీసుకునే నిర్ణయంతో ఐదేళ్ల పరిపాలన ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో యువత ఓటుని దుర్వినియోగం చేయకుండా, సరైన పాలకులను ఎన్నుకుంటే బాగుంటుంది.

–కె.బాలాజీ, పాతగాజువాక

● **విస్తృత ప్రచారం:** ఓటు నమోదు, వినియోగం తదితర అంశాలపై నేటి యువతకు అర్థమయ్యే రీతిలో ప్రభుత్వాలు, ఎన్నికల కమిషన్ పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. సమాజంలో ఓటుని కొనుగోలు చేసే విధానాన్ని నిర్మూలించేందుకు అన్నివర్గాలు కృషి చేయాలి. మా కళాశాలలో జాతీయ సేవా పథకం వాలంటీర్ల ఆధ్వర్యంలో తరచూ ఓటు వినియోగంపై ప్రచారం చేస్తున్నాం.

–జి.హర్షితారాణి, బీఏ విద్యార్థిని

Date : 25/01/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo : 08

4. On January 26, 2023, Miss EPS Bhagya Lakshmi, NSS DPO, Y. Anasuya Devi, and NSS volunteers actively participated in the Republic Day celebrations held at the BJP office in Ambedkar Colony, 62nd ward of GVMC.



5. On February 5, 2023, Sharifra, a 1st B.Com student, and A. Nandini, a 2nd BA student, delivered a compelling public speech on freedom fighters at an All India Radio event organized as part of the Azadi ka Amruth Mahotsav celebrations in AU (presumably Andhra University).




6. On March 7, 2023, EPS Bhagya Lakshmi, DPO, NSS served as the guest of honor during Women's Day celebrations at SIMS, Visakhapatnam.








7. YOG MAHOTSAV HELD AT RNB,marripalem to promote peace on the occasion of international yoga day from 17th March 2023 to 19th March 2023 participated by 40 cadets.



8. On March 24, 2023, the G-20 University Connect Meeting took place at YVS Murthy Auditorium, Andhra University.





9. III BA students from St. Ann's College for Women, accompanied by Roja mam from the English department, showcased commendable participation at the G20 walkathon on March 27 at RK Beach.




10. During the G20 summit on March 28 and 29, III BA students, accompanied by A. Roja from the Department of English, St. Ann's college for women, actively participated in a yoga session.



11. On April 11, 2023, EPS Bhagya Lakshmi, DPO, NSS, Y. Anasuya Devi, NSS PO, and dedicated volunteers actively participated in the Jyothiba Phule Jayanthi celebrations organized by Branch Library, Malkapuram, Visakhapatnam.



**జ్యోతిబా పూలే గొప్ప సంఘసంస్కర్త:**

జ్యోతిబాపూలే గొప్ప సంఘసంస్కర్త అని, విప్లవకారుడు అని ప్రముఖ రచయిత న్యాయవాది జి.కె.వి.రాజు అన్నారు. స్థానిక మల్కాపురం ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో మంగళవారం జరిగిన జ్యోతిబాపూలే జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ... మహిళాభ్యుదయానికి, సామాజిక శ్రేయస్సుకు పూలే ఎంతగానో కృషి చేశారని, ఆయనను అంతా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... ఆధునిక కాలంలో భారత దేశంలో మహిళలకు మొట్టమొదటి పాఠశాల నిర్మించిన ఘనత జ్యోతిబాపూలే కు దక్కుతుందని అన్నారు. సతీసహగమనం, అంటరానితనం, బాల్యవివాహాలు, నిరక్షరాస్యత మొదలైన సామాజిక దురాచారాలపై ఆయన అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. సమావేశంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ప్రముఖ రచయిత కె.సత్తిరాజు మాట్లాడుతూ... ప్రస్తుత తరం జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఆయన జయంతి ఉత్సవం అందరికీ పర్వదినం వంటిదని అన్నారు. ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న ప్రముఖ కార్మిక నాయకులు పి. సత్యానందం, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయా దేవి మాట్లాడుతూ...జ్యోతిబా పూలే దేశం గర్వించదగ్గ నాయకుడని, సామాజిక విప్లవకారుడని అన్నారు.విద్యార్థులు ఆయన చరిత్రను తప్పక తెలుసుకోవాలని అన్నారు. సమావేశానికి గ్రంథాలయాధికారి అజయ్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ- ప్రముఖుల జీవిత చరిత్రలు గ్రంథాలయాల్లో పుస్తకాల రూపంలో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ వాటిని చదివి స్ఫూర్తిని పొందాలని అన్నారు. సమావేశంలో స్థానిక పాఠశాలల విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. అంతకుముందు జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అంతా అంజలి ఘటించారు.

12. On April 14, 2023, EPS Bhagya Lakshmi, DPO, NSS, Y. Anasuya Devi, NSS PO, and dedicated volunteers actively participated in the Dr. B. R. Ambedkar Jayanthi celebrations at Malkapuram Branch Library, Visakhapatnam.



**విశాలాంధ్ర**

రాయణ, అప్పారావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**మల్కాపురం:** మల్కాపురం లోని శాఖా గ్రంథాలయ అధికారి వి.అజయ్‌కుమార్ మల్కాపురం శాఖ గ్రంథాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ప్రతి గ్రంథాలయంలోనూ ఆయన జయంతిని ఘనంగా జరపాలని వక్తలు అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు యస్. చలపతిరావు, ప్రముఖ న్యాయవాది జి.కె.వి. రాజు జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మరియు సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయా దేవి అన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయ కులు లివింగ్ స్టన్, సన్యాసిరావు తదితరులు యువకులు పాల్గొన్నారు. అందరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు.

**యస్.రాయవరం** :

Date: 15/04/2023, Edition: 100(Visakhapatnam District), Page: 1

Source : https://epaper.visalaandhra.com/

13. On April 22, 2023, EPS Bhagya Lakshmi, DPO, NSS, Y. Anasuya Devi, and NSS PO served as judges for Elocution competitions organized by the Vikas Tarangini voluntary organization. The event, held in collaboration with the NSS cell of Andhra University on the eve of World Earth Day, featured the participation of 300 students and NSS volunteers from St. Ann's College and other institutions.




14. On June 20, 2023, in celebration of International Yoga Day, the NSS Units of St. Ann's College for Women organized a Yoga Practice session.






15. On July 31, 2023, a Systematic Voters' Education and Electoral Participation (SVEEP) program was conducted by the Revenue Department of the Andhra Pradesh government at St. Ann's College for Women.



విజయభాను

అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్

NATIONAL NEWS EXPRESS TELUGU DAILY


అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

మల్కాపురం,ఎస్ఎన్ఇ న్యూస్ :18 సంవత్సరాలు నిండిన అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు కావాలని ములగాడ మండల రెవెన్యూ ఆఫీసర్ శ్రీ డి .వీరభద్రరావు అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో సోమవారం జరిగిన ఓటరు నమోదు మరియు అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ– ఓటింగ్ హెల్ప్ లైన్ యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకుని ఓటర్ గా నమోదు చేసుకుని, ఓటర్ కార్డును పొందాలని అన్నారు. సరైన వ్యక్తిని ఎన్నుకోవడం పైనే ప్రజాస్వామ్య భవిష్యత్తు ఆధారపడి ఉందని అన్నారు. సమావేశానికి గౌరవ అతిథిగా హాజరైన డిప్యూటీ ఎమ్మార్వో శ్రీ పి.నీలకంఠ రెడ్డి మాట్లాడుతూ– ఓటు వేయడం ప్రతి ఒక్కరి హక్కు మరియు బాధ్యత అని అన్నారు. సమావేశానికి జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ .పి. ఎస్.భాగ్యలక్ష్మి స్వాగతం పలుకగా, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి వందన సమర్పణ చేశారు. సమావేశంలో కళాశాల స్టూడెంట్ కౌన్సిల్ ప్రెసిడెంట్ సమత వర్మ, సిస్టర్ స్వర్ణకుమారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీమతి రమాదేవి, సచివాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

16. HANDLOOM SAREE WALK HELD AT rk beach, Visakhapatnam on 06th August, 2023 volunteered by 20 cadets to promote the importance of handloom sarees.



17. On September 12th, 2023, EPS Bhagya Lakshmi, the DPO, NSS, and volunteers from St. Ann's College for Women actively participated in a First Aid and PCR Training program organized by the NSS Units of Gayatri Vidya Parishad College at GVP Degree College, Dwaraka Nagar, Visakhapatnam.







18. On $24^{th}$ sep, 2023, the BISLERI 10k Marathon run witnessed active participation from 5 staff and 20 students on collaboration with NCC.



19. On 28th sep, 2023, the KINLEY 5k Marathon run witnessed active participation from 5 staff and 45 students on collaboration with NCC.




20. On October 2, 2023, the NSS units of St. Ann's College for Women and Malkapuram's Branch Library celebrated Gandhi Jayanthi.



సాక్షి

# స్ఫూర్తిప్రదాత.. బాపూజీ

21. On November 11, 2023, a group of students and a staff visited the Indira Gandhi Zoological Park to attend the royal Bengal tigers birthday celebration.



22. On November 25, 2023, Constitution Day was celebrated at St. Ann's College, VSP, by the departments of NSS and Political Science.



నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


NATIONAL NEWS EXPRESS TELUGU DAILY


సెయింట్ ఆన్స్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

23. An awareness program organized by the police department took place at Gala Function Hall, Sriharipuram. Eighteen representatives from various industries, institutions, and unions, including Commissioner Ravisankhar and ADCP Srinivasa Rao, shared the stage to discuss and address issues in and around the industrial area.




24. Eight students from St. Ann's college conducted a survey project at Sachivalayam on November 26, 2023, focusing on women police.



25. International Disabled Day at Srivigneswaravenkatasai Divyangula Samkshemasangam in Prakash Nagar, Malkapuram, Visakhapatnam, on December 3rd, 2023.

విశాలాంధ్ర

# దివ్యాంగులకు ఉద్యోగాలు కల్పించాలి



విశాలాంధ్ర - మల్కాపురం : దివ్యాంగులకు ఇచ్చిన రిజర్వేషన్‌ను అమలు చేయాలని, వారికి ఉద్యోగాలను ప్రభుత్వాలు కల్పించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని శ్రీ విఘ్నేశ్వర వెంకట సాయి దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- దివ్యాంగుల విద్యకు, వైద్యానికి, ఉపాధికి ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కుమార్ మాట్లాడుతూ - వికలాంగులకు పెన్షన్ అందాలని,సాంకేతిక లోపాల పేరుతో పెన్షన్లను ఆప కూడదని అన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న వెంకట రవి మాటాడుతూ - దివ్యాంగులు తమ శక్తి సామర్థ్యాలను పెంచుకోవాలని, ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండాలని అన్నారు. సమావేశంలో సంఘ అధ్యక్షులు ఎస్. శ్రీనివాసరావు తన సందేశాన్ని ఫోన్ ద్వారా తెలియచేస్తూ- దివ్యాంగుల చట్టాన్ని ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో అమలు చేయాలని అన్నారు. వారికి పాఠశాలల్లో, కళాశాలల్లో, హాస్పిటల్స్ లో ప్రత్యేక సౌకర్యాలు కలిగించాలని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి - దివ్యాంగులు ఉన్న ప్రత్యేక సదుపాయాలు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో కొండబాబు, కుమారి అంజలి, వెంకట రమణ తదితరులు పాల్గొని మాట్లాడారు. అనంతరం అనారోగ్యంతో బాధ పడుతున్న సంఘ సభ్యుడి సతీమణి కృష్ణవేణికి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. అలాగే దివ్యాంగురాలైన వి. వెంకట లక్ష్మిని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కార్యక్రమంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Date: 04/12/2023, Edition: 100(Visakhapatnam District), Page: 3
Source : https://epaper.visalaandhra.com/

26. Nukkad natak (street play ) was conducted by ANO Lt P Sivaranjini on 6th December 2023 to promote awareness on the importance of millets.

